నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 పేజీలు 10




# ప్రజా ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి

**▶▶ ఎమ్మెల్యే కాలె యాదయ్య ▶▶ రూ.3కోట్ల10లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం**




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11)ః ప్రజా ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని,గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో రూ. 1 కోటితో సీసీ రోడ్లు, మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ వార్డులో రూ. 30లక్షలతో సీసీ రోడ్లు, పామెన వార్డులలో రూ. 30లక్షలతో సీసీ రోడ్లు, రూ. 30లక్షలతో ఫార్మిషన్ రోడ్లు, మండలంలోని సింగప్పగూడలో రూ. 30లక్షలతో సీసీ రోడ్లు, రూ. 5లక్షలతో వీధి దీపాలు, ఎన్కెపల్లిలో రూ. 20లక్షలతో సీసీ రోడ్లు, రూ. 10లక్షలతో వీధి దీపాలు, ఈర్లపల్లిలో రూ. 40లక్షలతో సీసీ రోడ్లు, రూ. 5లక్షలతో వీధి దీపాలు, రూ. 10లక్షలతో హైమాక్స్ దీపాలు పనులు ప్రారంభించారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశాలవారీగా ఒక్కోక్కటిగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలతోపాటు గ్రామాలాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, వీధి దీపాలు ఉండాలదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మిగతా 2లో

# కెరెల్లిలో ఇందిరమ్మ ఇండ్ల లొల్లి..

**▶▶ తమ వర్గానికి ఇండ్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేశారని కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసిన గ్రామ యువకుడు ▶▶ ఇందులో మాల సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి ప్రధాన పాత్ర పోషించాడని ఆరోపణలు ▶▶ కొందరు స్వార్థ రాజకీయాలతో నిజమైన అర్హులకు దక్కని ఇందిరమ్మ పథకం**




వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టింది. నిజమైన అర్హులకు మాత్రమే ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వం పలు మార్లు ఆదేశాలు జారీ చేసింది. కాని అవి గ్రామాలలో కార్యరూపం దాల్చడం లేదనే చెప్పవచ్చు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో కొందరు చోటా మోటా లీడర్లు తలదూర్చి ఇందిరమ్మ పథకానికి అడ్డంకులు సృష్టిస్తున్నారు. కొందరు నాయకులు అతి ఉత్సాహం ప్రదర్శించడంతో గ్రామ ప్రజల నుండి కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతకు బాధ్యులు అవుతున్నారు. తాజాగా కెరెల్లి గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించలేరనే లొల్లి కొనసాగుతుంది. గత రెండు రోజుల క్రితం గ్రామ యువకుడు పి. రాజు తమ వర్గానికి (మాదిగ) ఇండ్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పిర్యాదు చేయడంతో గ్రామంలో తీవ్ర దుమారం రేగింది. గ్రామానికి మొత్తం 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా అందులో మాలలకు 6 కేటాయించి, మాదిగలకు కేవలం 2 మాత్రమే కేటాయించారు. దీంతో మాదిగలపై వివక్ష చూపడం స్పష్టంగా కనిపిస్తుందని ఇందులో ఒక మాల వర్గానికి చెందిన నాయకుడు ప్రధాన పాత్ర ఉందంటూ గ్రామంలో చర్చించుకుంటున్నారు. మాల వర్గానికి చెందిన కొందరు ఆర్థికంగా బలంగా ఉండడమే కాకుండా ఫోర్ వీలర్ వాహనాలు ఉన్నప్పటికి వారికి ఇండ్లను కేటాయించడంలో అతనే ప్రధాన పాత్ర పోషించాడని ఆరోపిస్తున్నారు. గ్రామంలో సుమారుగా 100కు పైగా ఎస్సీ మాదిగ కుటుంబాలు ఉన్నప్పటికి అందులో మెజారిటీగా ఇల్లు లేని వారు, కూలిపోయే స్థితిలో, ఇల్లు కూలిపోయి ఇతరుల ఇండ్లలో కిరాయికి ఉంటున్న వారిని కూడా పక్కకు పెట్టడం ఏంటని మండిపడుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో సాదాబైనామాలకు మోక్షం

**▶▶ పరిష్కారం కానున్న 9 లక్షల దరఖాస్తులు ▶▶ నియోజక అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు ▶▶ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 11): ఎంతో కాలంగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్న సాదాబైనామాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మోక్షం లబించిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూస్వాముల ద్వారా భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్‌లకు డబ్బులు లేక కాలయాపన జరగడంతో నేటికి ఆ భూములు యాజమయాన్య హక్కు మార్పిడి జరగకుండా ఉన్నాయన్నారు. మిగతా 2లో

# మునిగిన పంటలు ... పొర్లుతున్న వాగులు

**– పెద్దేముల్ మండలంలో కురిసిన భారీ వర్షాలు – లబోదిబో మంటున్న రైతన్నలు**



పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)ః రెండు రోజుల నుండి వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు గురువారం వాగులు పోంగి పోర్లడంతో పాటు పలు గ్రామాలల్లో పంటలు నీటిలో మునిగి పోర్లుతున్నాయి. దీంతో తాండూరు–జహిరాబాద్ ప్రధాన రహదారిపై తట్టెపల్లి– బండమీదిపల్లి మధ్య, గాజీపూర్– బండపల్లి మధ్య వాగులు పోంగి పోర్లడంతో సుమారు రెండు గంటల పాటు రాకపోకలు నిలచిపోయాయి.దీంతో ప్రయాణికులతో పాటు పంట పోలాలకు వెళ్లె రైతులు , ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారు.బండపల్లి వద్ద వంతెన పై నీరు పోర్లడంతో వరి పంటలతో పాటు పత్తి, కంది పంటలు పాడవుతున్నాయని రైతులు వాపోతున్నారు. గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షంకు పంటలు పాడవగా, కనీసం ఉన్న పంటలైన దక్కుతాయనుకుంటే రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఉన్న పంటలు కూడ పాడవుతున్నాయని బండపల్లి, గాజీపూర్, బుద్దారం, మంబాపూర్, పెద్దేముల్‌తో పాటు పలు గ్రామాల రైతులు వాపోతున్నారు.వర్షాలు ఇదే విదంగా కురిస్తే ఉన్న పంటలు పాడై కనీసం పెట్టిన పెట్టుబడులు కూడ వచ్చె నమ్మకం పోతుందని రైతన్నలు అంటున్నారు. ప్రభుత్వం వెంటనే వర్షాలకు పంటలు పాడైన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో సాదాబైనామాలకు మోక్షం

**మొదటిపేజీ తరువాయి...** సాదాబైనామాల మీదనే ఇంతకాలం హక్కుదారులుగా ఉన్న పేద రైతుల బాధలను అర్థం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలు కోసం భూ భారతిలో అవకాశం కల్పించిందన్నారు. దీంతో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న 9 లక్షల ధరఖాస్తులకు మోక్షం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివ ృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. ఇందులో బాగంగానే కోట్ల రూపాయల నిధులతో షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 7,9,10 వార్డులో గల నాలుగు పార్కుల సుందరీకరణ, వాటర్ ట్యాంకుల నిర్మాణం కోసం రూ. 4 కోట్లు, రహదారుల అభివృద్ధి కోసం రూ. 2.30 కోట్లు, జహంగీర్ పీర్ దర్గాలో బస్టాండ్ నిర్మాణం, బైపాస్ రోడ్, చేగూర్ తండాల్లో అభివృద్ధి పనుల కోసం కోటి రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు. అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ముందుకు పోతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో నియోజకవర్గాన్ని రాజధానికి ధీటుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, గూడ వీరేశం, సుదర్శన్ గౌడ్, పట్టణ అధ్యక్షులు చెన్నయ్య, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్‌రాజ్ గౌడ్, గిరిజన నాయకుడు రఘు నాయక్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి



**మొదటిపేజీ తరువాయి...** ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం జరుగుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో ఉందని, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, పేదలకు సన్నబియ్యం తదితర పథకాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబరు చింపుల సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్యాంపెయినింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, చేవెళ్ల, ముడిమ్యాల సహకారం సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, చేవెళ్ల, పామెన మాజీ సర్పంచులు బండారు శైలజాఆగిరెడ్డి, దావల్‌గారి గోపాల్‌రెడ్డి, రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమీషన్ వెంకటేశం, మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్‌గౌడ్, పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ముడిమ్యాల సొసైటి ఉపాధ్యక్షులు ఎర్ర మల్లేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండు, లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజశేఖర్, జహంగీర్, మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, రవీందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, బ్యాగరి సరళవిజయ్, గంగి యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, నత్తి కృష్ణారెడ్డి, మల్లేష్, మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, నాయకులు మల్గారి మల్లారెడ్డి, గుడుపల్లి శ్రీకాంత్‌రెడ్డి, ఎర్ర గోపాల్, కరుణాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఖదీర్, లియఖత్, వరుణ్‌రెడ్డి, శివాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు పొట్ట ప్రశాంత్, సున్నపు మాణిక్యం, పూజారి సురేష్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై బురుద జల్లే ప్రయత్నం చేస్తోంది - రాచర్ల వెంకటేశ్వర్లు



యాచారం, న్యూస్ (సెప్టెంబర్ 11): మోడీ ప్రభుత్వం తెలంగాణ యూరియా విషయంలో కాంగ్రెస్ పార్టీని బదలాం చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన యూరియాను సక్రమంగా సరఫరా చేయక రాష్ట్ర ప్రభుత్వాన్ని, రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తుందని యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు సమాయత్తమై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాసంక్షేమాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని తెలిపారు.

## యాచారంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**- సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి - ప్రభుత్వ ఫలాలు పేద ప్రజలకు అందేలా చొరవ తీసుకోవాలని ముఖ్య నేతల పిలుపు**

యాచారం, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 11): కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం యాచారం మండల కేంద్రంలోని డి ఎస్ ఆర్ గార్డెన్ లో పార్టీ అధ్యకుడు మస్కు నర్సింహ అధ్యక్షన నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...పార్టీ కోసం అహర్నిశలు పాటుపడేవారు కార్యకర్తలే అని, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రజల కోసం సంక్షేమ పథకాలు ఎన్నో తెచ్చి వారి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై బురద జల్లె ప్రయత్నం చేస్తున్నాయని, వారి ప్రయత్నాన్ని తిప్పికొట్టి, ప్రభుత్వం యొక్క సంక్షేమ ఫలాలను ప్రజల వద్దకు చేరవేయాలని కార్యకర్తలకు సూచించారు. 6 గ్యారంటీలల్లో ప్రతి ఒక్క సంక్షేమం పథకం అమలు జరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు సాఫీగా సాగుతున్నాయని, గిట్టని వారు దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని తిప్పి కొట్టడంలో కార్యకర్తలు ముందుండి ప్రజలకు వివరణ ఇవ్వాలని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ప్రజల దృష్టికి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనని సూచించారు. ప్రజలకు అండదండగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, వారి సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, గజ్జ రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు దెంది రామ్ రెడ్డి, నాయన సుదర్శన్ రెడ్డి,



ముత్యాల వెంకటరెడ్డి, ముచ్చర్ల సంపత్ కుమార్, వరికుప్పల సుధాకర్, పోలమోని రామకృష్ణ, అరవింద్ నాయక్, దూస రమేష్, బందె రాజశేఖర్ రెడ్డి, మస్కు ఈశ్వర్, వెంకట్ రెడ్డి, గులాం అక్బర్, వరికుప్పల తిరుమలేష్,ఐ ఎన్ టీ యూసీ మండల అధ్యక్షుడు కొమ్ము సురేష్, సొసైటీ డైరెక్టర్లు మల్ రెడ్డి, లక్ష్మయ్య, ఐలయ్య, మదర్ డైరీ డైరెక్టర్ జంగయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు
జయప్రకాష్, అఖిల్, గొట్ట మహేష్, మన్యం అజయ్, కందుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీతోనే బహుజనులకు న్యాయం : ఇబ్రామ్ శేఖర్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 11) : బీఎస్పీతోనే బహుజనులకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ అన్నారు.గతంలో కాంగ్రెస్ లో చేరిన బీఎస్పీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు తిరిగి బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ సమక్షంలో బీఎస్పీ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఇబ్రామ్ శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు అభివృద్ధిని మరిచి స్వలాభం కోసం పాల్పడి బహుజనులకు శత్రువుగా మారాయన్నారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీఎస్పీ జెండా ఎగరడం ఖాయమని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆయన కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిందని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు గ్యార మల్లేష్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పట్నం రమేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు,శీలం అంగదు కుమార్, చిత్రం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం మండల లో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులెవరు...?

**- ఇళ్ల మంజూరు లో పెత్తనం ఎవ్వరిది...!**
**- స్థానిక లీడర్ల జోక్యంతో నిజమైన పేదలకు దక్కని ఇండ్లు**
**- ఏ ఐ ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్**

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:11):. మండల పరిధిలోని చింతకుంట గ్రామపంచాయతీ లోని వేపకుచ్చ తండా, మెట్టుగడ్డ తండా, గోవులబండ తండాల లో స్థానిక లీడర్ల జోక్యంతో నిజమైన పేదలకు దక్కని ఇండ్లు అని ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సి ఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రాష్ట్రంలో ఏ ఒక్క నిరుపేద లు మాకు ఇందిరమ్మ ఇళ్లు రాలేదని, ఈ పథకాన్ని ప్రారంభించారు.కానీ అరువులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేయాలని సి ఎం రేవంత్ రెడ్ గారి ఆశయం అని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఎంపికలో పారదర్శకత లేకపోవడంతో నిజమైన పేదలకు దక్కని ఇండ్లు, మా తండలలో లోకల్ నాయకుల పెత్త నముతో పేదలకు దక్కని ఇండ్లు. ఇప్పటికైనా ఎమ్మెల్యే శంకరన్న వెంటనే స్పందించి చౌదరి గూడెం మండల




పరిధిలోని అన్ని గ్రామాల లో ఇదే తంతు జరుగుతుందని ఆయన కోరారు. సంబంధిత అధికారుల కు మండలములోని గ్రామాలకు వెళ్లి నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 11): ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వెంకిర్యాలలో జరిగింది. స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ కథనం మేరకు... మండల పరిధిలోని లక్ష్మీదేవునిపల్లిలోని దర్మనాయక్‌తాండకు చెందిన కేతావత్ రాములు నాయక్ (60) ఈనెల 9వ తేదీన వెంకిర్యాల అంగడికి వచ్చాడు. తాను తాండకు తిరిగి వచ్చేందుకు గాను బైక్ తీసుకొని రమ్మని తన కొడుకుకు ఫోన్ చేసి చెప్పగా, బైక్ లేదని కొడుకు చెప్పడంతో, రాములు నాయక్ నడుచుకుంటూ తాండాకు బయలుదేరాడు. రాత్రి 9 గంటలు అయినా తాండాకు రాములు నాయక్ రాలేదు. మరుసటి రోజు రాములు నాయక్ కోసం వెతికారు. కానీ రాములు నాయక్ ఆచూకి దొరకలేదు. చివరకు గురువారం ఉదయం వెంకిర్యాల చెరువులో రాములు నాయక్ శవం లభించింది. ఈ విషయమై మృతుని భార్య కేతావత్ దేవమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజల హక్కులను కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉంది

**- ఆహార భద్రత చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి**

**- రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**






వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11):ప్రజల హక్కులను కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అదేవిధంగా ఆహార భద్రతా చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలుపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని సమావేశాన్ని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,
కమిషన్ సభ్యులు భారతి, శారద, ఆనంద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని వివిధ శాఖలు ఇచ్చిన నివేదికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఆహార భద్రత చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. హక్కుదారులకు ఎలాంటి భంగం కలగకుండా న్యాయం చేకూర్చుచే విధంగా కమిషన్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాలకు చౌక ధర దుకాణాల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం తూనికల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద ఫిర్యాదుల పట్టిక, అధికారుల ఫోన్ నెంబర్లను, పనిచేసే వేళలను సూచించే విధంగా ఫ్లెక్సీలు ప్రదర్శించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలలో, అంగన్వాడీలలో మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రోజువారి మెనూ పట్టికను ప్రదర్శింపజేయాలని ఆయన తెలిపారు.విద్యా, నిఘా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టిక ఆహార తినే హక్కు రాజ్యాంగం కల్పించిందని, పౌష్టిక ఆహారం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. ప్రతి అధికారి అంకిత భావంతో పనిచేసే ఆహార భద్రతను పకడ్బద్ధిగా నిర్వహించాలని ఆయన సూచించారు. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే పాఠశాలల్లో , వసతి గృహాల్లో ఆహార భద్రత చట్టంపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అంగన్వాడీలలో మాతా శిశువులకు పౌష్టిక ఆహారాన్ని కచ్చితంగా అందించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కమిషన్ చైర్మన్ తెలిపారు.చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దుకొని అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్ , ఆర్డీఓ వాసు చంద్ర,డిఆర్డిఏ శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, డిఎంహెచ్ఓ లలితా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డిఇఓ రేణుక దేవి, ఫుడ్ సెక్యూరిటీ అధికారి జగన్నాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**రాజీయే రాజమార్గం**

**కీసర సీఐ ఆర్కపల్లి అంజనేయులు**



కీసర, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11): జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు తప్పక సద్వినియోగం చేసుకోవాలని కీసర సీఐ ఆర్కపల్లి అంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ, కోర్టుల్లో నడుస్తున్న కేసులను పరస్పర రాజీ ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఉత్తమ వేదికగా ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 11 నుండి 13 వరకు మూడు రోజులపాటు నిర్వహించబడనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కుటుంబ కేసులు, ఆస్తి వివాదాలు, రుణ సమస్యలు, చిన్న క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ చలానాలు వంటి అంశాలను రాజీ ద్వారా త్వరితంగా పరిష్కరించుకోవచ్చని ఆయన వివరించారు. ఒకసారి రాజీ కుదిరితే ఆ కేసు మళ్లీ కోర్టులో తిరిగి తెరవబడదని, దీంతో ఇరువైపులా శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అందువల్ల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలని సీఐ ఆర్కపల్లి అంజనేయులు విజ్ఞప్తి చేశారు.

# 102, 108, 1962 వాహనాల తనిఖీ



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 11): 102, 108, 1962 వాహనాలను రాష్ట్ర ఈయంఆర్ఐ సంస్థ అధికారి కిరణ్ కిషోర్ గురువారం కొడంగల్‌లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల్లో పరికరాల పనితీరు, రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు, గర్భిణులు, పాముకాటు లాంటి అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా ఈయంఈ అబ్దుల్ రహీమ్, అంబులెన్స్ సిబ్బంది ఉన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది

**టిడబ్లుజెఎఫ్ జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**




మాడ్గుల/తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11):జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుబడి పనిచేస్తున్నదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో సముచిత స్థానం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు. ఈనెల 26న కందుకూరు మండల కేంద్రంలో నిర్వహించనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను గురువారం టిడబ్లుజెఎఫ్ జిల్లా కమిటి సభ్యులు సిరుసవాడ చంద్రశేఖర్ ప్రజాపతి, ఆమనగల్లు బ్లాక్ కమిటి అధ్యక్షులు దర్పుల శంకర్, మహాసభల సమన్వయకమిటి అధ్యక్షులు యూనూస్, ఉపాధ్యక్షులు చంద్రకుమార్, టిడబ్లుజెఎఫ్ ఆమనగల్లు బ్లాక్ కమిటి గౌరవాధ్యక్షులు ఆర్. నర్సింహ్మా, ఉపాధ్యక్షులు చప్పిడి తిరుపతి, ఏఎమ్‌సి చైర్మన్ యాట గీతనర్సింహ్మా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, అందగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని శ్రీనివాస్‌రెడ్డి, మైసిగండి మాజీ సర్పంచ్ మాధారం శేఖర్‌గౌడ్, అంబేద్కరిస్ట్ జి.సుధాకర్, వివిధ మండలాల నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతిరోజు జర్నలిస్టులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తెస్తూ అధికారులను, నేతలను మేల్కొల్పుతూ పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. సమాజహితాన్ని కాంక్షించి జర్నలిస్టులు చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో నా వంతుగా ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

# వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం..

**★ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు రాజేందర్ గౌడ్**



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)ః పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలుస్తానని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు రాజేందర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి శంఖారావం పూరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతం పై తనకు బాధ్యత ఉందని, ఎంతోమంది మేధావులు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారని, నేటి కాలంలో డబ్బున్నోడే రాజకీయాల్లో చలామణి అవుతున్నాడే తప్ప మేధావులు విద్యావంతులు ఆ దిశగా అడుగులు వేయడం లేదని గుర్తు చేశారు. ముందస్తు ప్రణాళికలో భాగంగానే నేడు అమరవీరుల స్తూపం వద్ద ఆశీర్వాదం పొందడం జరిగిందన్నారు. ఎందుకనగా ఎంతోమంది అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ నోటిఫికేషన్ వచ్చేలోగా 5 లక్షల మంది ఓటర్లను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. తాను నల్లిలా ఉండకుండా పులిలా ముందుకు సాగుతానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురసాని సురేందరరెడ్డి, గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డిలు పిలుపునిచ్చారు. గురువారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సాయిరెడ్డిగూడ, ముచ్చర్ల,ఉట్లపల్లి గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావొస్తున్న స్థానిక ఎన్నికలు నిర్వహించకపోడం సిగ్గు చేటన్నారు. స్థానికంగా ప్రజా సమస్యలను పరిష్కరించకపోగా, రైతులను యూరియా కొరతతో తల్లడిల్లుతున్నారని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో వ్యతిరేతను పార్టీ నాయకులు, కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలోపటిష్టంగా ఉందని గుర్తు చేశారు. స్థానికంగా బీఆర్ఎస్ పార్టీ బలాన్ని సద్వినియోగం చేసుకుని స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, రాము గుప్తా,మాజీ సర్పంచ్‌లు భిక్షపతి,రజిత ప్రవీణ్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరా దేవేందర్,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తిక్, మాజీ డైరెక్టర్లు సామ ప్రకాష్‌రెడ్డి,పారిజాత, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి,కార్యదర్శి బర్కం వెంకటేష్,పార్టీ నాయకులు దామోదర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గోవర్ధన్, రామకృష్ణ, దేరంగుల మోహన్, మహిపాల్‌రెడ్డి,రవి, ఆనంద్, లక్ష్మయ్య, రాజు,నర్సింహ,మల్లేష్, నీలం,శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సన్ సిటీ అభివృద్ధికి 2.5కోట్లు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)బండ్ల గూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాధానగర్ ,పద్మశ్రీ హిల్స్ ,పి–టి బి బ్లాక్ , డాక్టర్ కాలనీ ల లో డ్రైనేజ్, నూతన సీసీ రోడ్ల ను ఏర్పాటు చేయాలని గురువారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, పాపయ్య యాదవ్, గోకరి సురేష్ గౌడ్ లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరగా. ఆయన వెంటనే స్పందించి 2.5 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎల్లప్పుడు సహకారం అందిస్తున్నారని అన్నారు. వారి సహకారంతో కార్పొరేషన్ పరిధిలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిగాయి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విమర్శ కాదు... విజ్ఞప్తి ...!

- అక్రమ సంపాదనపై మక్కువ చూపకండి
- నాయకులారా ఇకనైనా మేలుకోండి
- భూధాన్, అసైన్ భూ పందేరాన్ని ఆపండి
- టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే



చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్న బక్కని నర్సింహులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 11): చారిత్రక విశేషతతో పాటు నవ సమాజ నిర్మాణ ంలో బాగంగా నాయకులు, అధికారులు ముఖ్య భూమిక పోషించాల్సి ఉండగా వాటిని పక్కకు బెట్టి చేస్తున్న భూపందేరాన్ని ఆపాలని, తాను చేస్తున్న వాఖ్యలను విమర్శగా కాకుండా విజ్ఞప్తిగా చూడాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కోరారు. గురువారం షాద్‌నగ ర్ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ అక్రమాలు జరుగుతుంటే అడ్డుకట్ట వేయాల్సిన నాయకులు, అధికారులు చూస్తూ ఊరుకుంటే భవిష్యత్ తరాల భవితవ్యం శూన్యంగా మారుతుందన్నారు. పేద ప్రజలకు తమవంతుగా సహాయం అందించాలనే ఉద్దేశ్యంతో ఆచార్య వినోభాబావే పిలుపు మేరకు ఎందరో భూస్వాములు తమ భూములను భూధాన్ బోర్డుకు అప్పగించారన్నారు. భూధాన్ బోర్డు ద్వారా భూములను పొందిన రైతులు ఆ భూముల్లో వ్యవసాయం చేసుకుని ఎంతో కాలంగా కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. రియల్ వ్యాపార రంగం అభివృద్ధి చెందడంతో ఆయా భూధాన్ భూములు, అసైన్ భూములపై వారి కన్ను పడిందన్నారు. అమ్మడానికి, కొనడానికి వీలులేని భూములు నేడు అధికారుల చేతుల మీదుగానే పట్టా మార్పిడి జరుగుతున్నాయంటే అందులో నాయకుల ప్రమేయం ఉంటుందన్నారు. ఒకరికి మంచి చేయక పోయినా చెడు మాత్రం చేయవద్దని పేద రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని డబ్బు ఆశ చూపి వారి వారసత్వ ఆస్తిని దోచుకుని రియల్ వ్యాపారం చేయడం సరికాదన్నారు. రంగారె డ్డి జిల్లా యాచారం మండలంలోని భూధాన్ భూమి అన్యాక్రాంతమయ్యిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ భూములు భూధాన్ బోర్డువని తన యంత్రాంగం ద్వారా బయటకు తీసి ప్రభుత్వం తమ ఆధీనంలోనికి తీసుకున్నందుకు ఆయనకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. రియల్ వ్యాపారం కోసం డబ్బు సంపాదనే ద్యేయంగా నాయకులు ప్రభుత్వ, ప్రజా ప్రయోజనాలకు అవసరమయ్యే భూములను అన్యాక్రాంతం చేస్తున్నారన్నారు. అక్రమ సంపాదనపై మక్కువ తక్కువ చేసుకుని ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసి ప్రజల గుండెల్లో నిలవాలన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో అన్యాక్రాంతమైన భూదాన్, ప్రభుత్వ అసైన్ భూముల అన్యాక్రాంతంపై స్వయంగా కోర్టును ఆశ్రయించడంతో పాటు త్వరలో ఉద్యమ కార్యచరణ చేపడతానన్నారు. రియల్ ఎస్టేట్ పేరుతో వ్యవసాయ భూములను కాంక్రీట్ జంగిల్‌గా మార్చోద్దన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ధరణిని తెచ్చి ప్రభుత్వ, భూదాన్ భూములను స్వాహా చేశారన్నారు. స్వరాష్ట్రం సాదించుకున్న తరువాతే ప్రభుత్వ, భూధాన్, సీలింగ్ భూములకు రెక్కలొచ్చాయన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కుమార్ గౌడ్, అన్మారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అల్లం ఇన్నమ్మ ఎంపిక హర్షణీయం

**– మాడ్గుల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11): విద్యార్థినీగా విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలలోనే ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యా యురాలిగా అల్లం ఇన్నమ్మ ఎంపిక కావడం హర్షణీయమని మాడ్గుల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి అన్నారు. చిన్నతనం నుండే విద్య పట్ల మక్కువ, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగిన ఇన్నమ్మ జీవితం అందరికి ఆదర్శమని ఆయన కొనియాడారు. మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి గ్రామంలోని సెయింట్ గైతాన్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో చదువుకొని అదే పాఠశాలలో 1995 నుండి విద్యాబోధన చేస్తున్న అల్లం ఇన్నమ్మ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. ఈ మేరకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురువారం మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాధికారి సర్దార్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయదినోత్సవ వేడుకల్లో ఇన్నమ్మ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నారు. ఈ సందర్భంగా ఇన్నమ్మ ఉత్తమ్మ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం పట్ల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. ఇన్నమ్మను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినీ, విద్యార్థులు, యువత ముందుకు సాగాలని జోజిరెడ్డి కోరారు. అదేవిధంగా ఇదే పాఠశాలలో పనిచేస్తున్న విజయరాణి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం అభినంధణీయమని జోజిరెడ్డి పేర్కొన్నారు.



## అక్రమ గ్యాస్ సిలిండర్ల పట్టివేత



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11):అక్రమ సిలిండర్లను నిల్వ ఉంచి, చట్టవిరుద్ధంగా బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తున్న కేంద్రంపై మహేశ్వరం ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి తుక్కుగూడ లోని కావ్య ప్లాస్టిక్, స్టీల్ హౌస్ లో పోలోడు గోవర్ధన్, మామిడిపల్లికి చెందిన రాజు, కాటేదాన్ ప్రాంతానికి చెందిన అనిల్ అక్రమంగా సిలిండర్లను నిల్వచేసి అవసరమైన వారికి ఎక్కువ ధరలో విక్రయిస్తున్నారు. ఈ విషయంపై సమాచారం తెలుసుకున్న ఎస్ ఓటీ పోలీసులు దాడులు నిర్వహించి, వారి వద్ద నుంచి వివిధ పరిమాణాలకు సంబంధించిన, 34 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా సిలిండర్లను విక్రయిస్తున్న వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మధ్యాహ్నభోజన కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలి

**సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 11): మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల మహసభలో పాల్గొని మాట్లాడుతూ...అప్పులు తీసుకవచ్చి విద్యార్థులకు తల్లి పాత్ర పోషిస్తూ భోజనాలు వండి పెడుతున్న కార్మికులకు ఇప్పటి వరకు బిల్లులు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు, సంవత్సరం నుండి బిల్లులు రాలేదని, ఇప్పటి వరకు పెంచిన ధరలకు అనుగుణంగా బిల్లులు రాలేదని ఇస్టిమెంటేషన్ ప్రకారం మాత్రమే ఇస్తున్నారని అన్నారు. గతంలో ఐదు రూపాయలు కోడిగుడ్డు ఉంటే నేడు ఏడు రూపాయలకు ఒక గుడ్డు ఉందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం 2 వేలు ఇస్తున్నామని చెప్పి ఇప్పటికి ఆరు నెలలు గడుస్తున్న గౌరవ వేతనం లేదన్నారు. కొత్తగా పిల్లలకు రాగి జావా పెట్టమని ప్రభుత్వం చెపుతుంది కాని, ఒక విద్యార్థికి 25 రూపాయలు ఇస్తామని నిర్ణయించిందని నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు. ఈనెల 15 వతేది లోపే పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే 16,17 తేదిలలో కలెక్టర్ కార్యాలయం మందుపెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈసభలో నూతన కమిటీ అధ్యక్షురాలు కె.ప్రభావతి, ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాస్,ఉపాధ్యక్షురాలు బాలమణిలను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో సీఐటీయు మండల నాయకులు శేఖర్, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## భారీ వర్షంలోనే బీఆర్ఎస్ యువ నాయకుని అంత్యక్రియల్లో సబితమ్మ



కందుకూరు, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 11): భారీ వర్షం లెక్క చేయ కుండా భారీ వర్షంలోనే బీఆర్ఎస్ యువనాకుని అంతి మయాత్రలో పాల్గొన్న మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. కందు కూరు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు దయ్యాల రాజు అకాలమరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి లోనై గురువారం భారీ వర్షం లెక్కచేయకుండా హుటాహుటిన కొత్తూరు గ్రామానికి సబితారెడ్డి చేరుకుని రాజు మృతదేహంపై పూలమాలలు చేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## అంభా భవాని మాత ఆలయానికి దాతల విరాళం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 11): మండల పరిధిలోని ఎలికట్ట అంభా భవాని మాత ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వస్తూనే ఉన్నారు. ఇందులో బాగంగానే నియోజకవర్గంలోని కొందుర్గు, కేశంపేట, చేగూరు, ఫరూఖ్‌నగర్ పీఎసిఎస్ చైర్మెన్‌లు రూ. 2 లక్షలను ఆలయ అభివృద్ధికి విరాళంగా అందించారు. గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇందుకు సంబంధించిన నగదును ఆలయ కమిటీకి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి భక్తి తత్వాన్ని కలిగి ఉండాలని, ఆధ్యాత్మికత నేటి సమాజంలో ఎంతో అవసరమన్నారు. అంభా భవాని ఆలయ అభివృద్ధికి తాను కృత నిశ్చయంతో ఉన్నానని ప్రభుత్వం తరపున రూ.50 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. దాత లు పెద్ద ఎత్తున ఆలయ అభివృద్ధిలో తమ వంతుగా విరాళాలు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మెన్‌లు బక్కన్న యాదవ్, దామోదర్ రెడ్డి, జగదీశ్వర్, అశోక్, ఆలయ కమిటీ చైర్మెన్ రాజు, ఈవో శివకుమార్, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, నాయకులు శ్రీపాద రెడ్డి, పెంటారెడ్డి, ఆర్లయాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి...



- రైతు సమస్యలు తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద రెడ్డి
- రైతు సమస్యలు తీర్చాలని బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి

వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11): రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. సదానంద రెడ్డి తెలిపారు. గురువారం భారతీయ జనతా పార్టీ వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని రైతులకు వెంటనే యూరియాను సప్లై చేయాలి అని స్థానిక ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు దాటిందని,ఏ ఒక్కనాడు రైతులు ఇబ్బంది పడకుండా సకాలం లో యూరియ దొరికిందని రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తనం వలన దళారులంతా కలిసి బ్లాక్ మార్కెట్ కి తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ముందస్తు ప్రణాళిక వేసుకోకుండా ఈ రోజు పంట చేతికి వచ్చే సమయానికి రైతుకు యూరియ సరఫరా చేయకపోతే రైతులు చాలా నష్టపోతారని పేర్కొన్నారు. గతంలో 2004 నుండి 2014 యూపీఏ ప్రభుత్వ హయాంలో కూడా రైతులు రసాయనిక ఎరువుల గురించి నానా ఇబ్బందులు పడ్డారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఒక సంవత్సరం లోపనే రసాయనిక ఎరువుల గురించి ఇబ్బంది ప్రారంభం అయిందని, రుణ మాఫీ విషయం లో ,అలాగే రైతు బంధు విషయం లో కూడా ఈ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఒక వైపు భారీ వర్షాల కారణంగా నష్టపోతున్న రైతులను ఆదుకోక పోగా రసాయనిక ఎరువుల విషయం లో సరైన చర్యలు తీసుకోకుండా రైతులను ఇక్కట్ల పాలు చేస్తుందన్నారు. రైతులకు వెంటనే రసాయనిక ఎరువును అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.ఈ విషయంలో రైతులకు అండగా ఉంటామని ఆయన తెలిపారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఈ సమస్యను పరిష్కరించాలని, లేదంటే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి రోడ్లను దిగ్బంధం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కో కన్వీనర్ అమరేందర్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి ,సూర్య ప్రకాష్ రెడ్డి ,ప్రవీణ్ ,శక్తి కేంద్ర ఇంచార్జ్ నరసింహారెడ్డి,నర్సింలు, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మనోహర్ , నరసింహారెడ్డి,సీనియర్ నాయకులు ప్రశాంత్, గొడుగు సుధాకర్,జె.శ్రీనివాస్ రెడ్డి, చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 అవకతవకలపై పబ్లిక్ సర్వీస్ కమిషన్ నైతిక బాధ్యత వహించాలి

**బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మంచన్ పల్లి సురేష్**



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11): గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరగడంతో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నైతిక బాధ్యత వహించి చైర్మన్ రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నాయకులుమంచనపల్లి సురేష్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కమిషన్ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. మహిళా అభ్యర్థులకు 28 కేంద్రాల్లో పరీక్షా సెంటర్లు కేటాయించగా, కోఠి ఉమెన్స్ కాలేజీకి చెందిన రెండు సెంటర్లలోనే 71 మంది ఎంపిక కాగా,మిగిలిన 26 సెంటర్లలో కేవలం 139 మంది మాత్రమే ఎంపిక కావడం ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. మొత్తం 563 ఉద్యోగాలలో కేవలం 9 శాతం మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నారని, ఇది తీవ్రమైన అన్యాయం అని పేర్కొన్నారు. ఇంగ్లీష్ మీడియాలో 12,381 మంది పరీక్ష రాయగా 508 మంది ఎంపిక కాగా, తెలుగు మీడియాలో 8,694 మంది పరీక్ష రాసి కేవలం 56 మంది మాత్రమే ఎంపిక కావడం ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. అభ్యర్థులు రీకౌంటింగ్ కు అప్లై చేయగా వారి మార్కులు తగ్గించారని ఆరోపించారు.2011లో కూడా హాల్టికెట్ల ఇష్యూ విషయంలో విద్యార్థులకు అన్యాయం జరిగిందని, అప్పటి కమిషన్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి విధానమే ఇప్పటికీ కొనసాగుతోందని ఆయన విమర్శించారు.నిరుద్యోగుల భవిష్యత్తుతో పబ్లిక్ సర్వీస్ కమిషన్ చెలగాటం ఆడుతోందని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని హైకోర్టు, సుప్రీంకోర్టుల వరకు వెళ్లే పరిస్థితి రాకుండా అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విద్యార్థి విభాగం,యువజన విభాగ నాయకులు ఎం.డి. జుబేర్, వరుణ్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు వెంటనే తొలగించాలి



**- మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్**

మేడ్చల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11): మేడ్చల్ పట్టణంలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహించడం వల్ల ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ అన్నారు. గురువారం పట్టణంలో అనుమతి లేకుండా ఫుట్‌పాత్‌లపై దుకాణాలు, వ్యాపారాలు, ఇతర నిర్మాణాలు ఏర్పాటు చేసుకున్న యజమానులు వాటిని తక్షణమే స్వచ్ఛందంగా తొలగించాలని ఒక ప్రకటనలో ఆయన విజ్ఞప్తి చేశారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు రహదారి భద్రతను ప్రభావితం చేస్తాయని, ప్రజల రవాణాకు ఆటంకం కలిగిస్తున్నాయని కమిషనర్ స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే ఆక్రమణలపై మున్సిపల్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రమాదాలు సంభవించే ముందే వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలని సూచించారు. రోడ్లపై తోపుడు బండ్లు, ఆటోలలో వ్యాపారం చేసేవారు కూడా ప్రజా రవాణాకు ఇబ్బంది కలిగించకుండా వ్యాపారాలు సాగించాలన్నారు. "ప్రజల సహకారంతో పట్టణాన్ని శుభ్రంగా, సురక్షితంగా ఉంచేందుకు మున్సిపాలిటీ కృషి చేస్తోంది. అందువల్ల వ్యాపారస్తులు సహకరించాలి" అని కమిషనర్ చంద్ర ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. ఫుట్‌పాత్‌లు కేవలం ప్రజల కోసం కేటాయించబడ్డవని గుర్తుచేస్తూ, వ్యాపార ప్రయోజనాల కోసం వాటిని ఆక్రమించడం అసలు సమంజసం కాదని కమిషనర్ స్పష్టం చేశారు.

## గ్రంథాలయాలు విద్యార్థుల జ్ఞానభాండాగారాలు : పద్మజ

**మైనార్టీ గురుకుల పాఠశాలలో 500 పుస్తకాలు, ఫర్నిచర్ విరాళం**



శామీర్‌పేట్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11): గ్రంథాలయాలు విద్యార్థులకు జ్ఞానబండాగారాలు అని విశ్వ ఫౌండేషన్ సభ్యురాలు పద్మజ అన్నారు. మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జగన్ గూడ గ్రామంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల (బాలురు)లో గురువారం గ్రంథాలయానికి అవసరమైన సుమారు 500 పుస్తకాలు, కుర్చీలు, టేబుళ్లను విశ్వ ఫౌండేషన్ ఫౌండర్ ఎర్ర శ్రీనివాస్ విరాళంగా అందించారు. గురువారం ఈ గ్రంథాలయాన్ని విశ్వ ఫౌండేషన్ సభ్యురాలు పద్మజ, ఫౌండేషన్ డైరెక్టర్ ఎర్ర నర్సింగరావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% "విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఇలాంటి గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయి. పాఠశాల అభివృద్ధికి మా ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ ఫౌండేషన్ సభ్యుడు కృష్ణవంశీ, పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోట్ పల్లి ప్రాజెక్టు ను సందర్శించిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి





ధారూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11):జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు నాగసముందర్ వాగు పొంగి పొర్లుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి,ఐపీఎస్ వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,ధారూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రఘురామ్,ఎస్ఐ రాఘవేందర్ లతో కలిసి వాగును సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాగు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున,ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.వాగు పరిసర ప్రాంతాల్లో ఎవరూ వెళ్లకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని,అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగు కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అండగా నిలవాలని కోరారు.

## యూరియా కోసం రోడెక్కిన రైతన్నలు..

**-ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ నిరసన -యూరియా అందించాలని ఎస్ఐ కాళ్ళు మొక్కిన రైతు**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):కుల్కచర్ల మండలం కేంద్రంలో యూరియా కొరత రైతుల ఆవేదనకు దారి తీసింది. గురువారం తెల్లవారుజామున నుండే రైతులు డీసీఎంఎస్ కార్యాలయం ఎదుట బారులు తీరారు. కాగా సమయానికి సరిపడ యూరియా రాకపోవడంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పిఎన్పిఎస్, ఇతర వారితో కూడుకొని యూరియా కొరతతో రెండు ఎకరాల రైతుకు కేవలం ఒకే బస్తా కేటాయించడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. ఈ క్రమంలో ఒక రైతు స్థానిక ఎస్సై కాళ్లు మొక్కాడు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ...బిఆర్ఎస్ పాలనలో రైతులకు కావలసినంత యూరియా అందించేవారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఇంత అవమానకర పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తోంది అని వాపోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అధికారులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. స్థానిక ఎస్సై రమేష్ కలగజేసుకుని రైతులకు కావలసిన యూరియాను రెండు లారీల యూరేను అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్ ముదిరాజ్, టిఆర్ఎస్ నాయకులు శ్రీశైలం, వెంకట్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్‌ను పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్..



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): అస్వస్థతకు గురై వికారాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుల్కచర్ల సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్యను కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బివిస్ ఆంజనేయులు పరామర్శించారు . గురువారం ఆసుపత్రికి వెళ్లి మొగులయ్యతో మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని , ధైర్యంగా ఉండాలని సూచించారు. అక్కడి వైద్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వారితో తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)సమాజం ఉన్నత స్థాయికి ఎదగడానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వ్యాఖ్యానించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకొని బండ్లగూడ మున్సిపల్ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజం ఉన్నత స్థానానికి ఎదగడానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించే మెరుగైన విద్య కారణంగా నేటి సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదిగారు అని తెలిపారు. ఒక మంచి ఉపాధ్యాయుడు కారణంగా ఆ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి , గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ , నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, బి జె ఎం సి కమిషనర్ శరత్ చంద్ర, బి జె యం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ బుర్ర సాగర్ గౌడ్ , నాయకులు నిఖిలా సంగారెడ్డి హరీష్ గౌడ్ మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానికనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం : ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11)ః సమసమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను గురువారం చేవెళ్లలోని ఈశ్వరి బాంకెట్ హాల్‌లో ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉపాధ్యాయులంటే తనకు ఎంతో గౌరవమని, సమసమాజంలో ఉపాధ్యాయుల వృత్తి ఎంతో గొప్పదన్నారు. గురువులకు ఎప్పటికి ప్రత్యేక స్థానం ఉంటుందని, ఐఏఎస్,ఐపీఎస్, ఉన్నతులుగా తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రతి ఉపాధ్యాయులు ఉత్తములేనన్నారు.ప్రభుత్వ పాఠశాలలో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉంటారన్నారు. గ్రామాల్లో పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లనివ్వకుండా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. జిల్లాస్థాయిలో ఉపాధ్యాయులను సన్మానించే అవకాశం తనకు రావాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చేవెళ్లలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, ఎంఈవో పురన్‌దాస్, చేవెళ్ల, ముడిమ్యాల సోసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, మాజీ సర్పంచులు బండారి శైలజాఆగిరెడ్డి, దావల్గారి గోపాల్‌రెడ్డి, రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, జనార్ధన్‌రెడ్డి, కేసారం శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతా, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం....

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా కె.బాలాజీ(దామరిగిద్ద పాఠశాల), జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా శశికళ(కేసారం పాఠశాల), మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఇలియాస్, అరవింద్‌రావు, ఎం.సంతోషిని,వై.అమర్‌చంద్, ఎం.రజని కుమారి, మమత, సి.చైతన్య, హుమిహాని, అనూష, మౌనిక, జంగయ్య, మధురి, చైతన్య, అనిత, మోహన్, ఎస్.సుమజ, బి.స్వాతి,అనిత, మధుసూదన్, ఏ.శ్వేత, ఆంజనేయులను ఎమ్మెల్యే కాలె యాదయ్య శాలువాతో సత్కారించి మెమోంటోలు అందజేశారు. అనంతరం ఎంఈవో పురన్‌దాస్‌ను ఎమ్మెల్యే అభినందించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై హర్షం

**ముదిరాజ్ సంఘం మండల మాజీ అధ్యక్షుడు బోల్ల యాదగిరి ముదిరాజ్**



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11) : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపడం పట్ల తలకొండపల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బొల్ల యాదగిరి ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తలకొండపల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బొల్ల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ బీసీలకు42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. వరంగల్ డిక్లరేషన్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు న్యాయం జరిగేలా కృషి చేశారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించడం సంతోషకరమని ఆయన తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం కష్టపడి పనిచేసిన బీసీ సామాజిక వర్గానికి, అదేవిధంగా క్యాబినెట్లో ఆమోదం తెలిపిన రాష్ట్రమంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సంక్షేమం కోసం ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాల్లో 42 శాతం ఈ రిజర్వేషన్లు కల్పించాలని యాదగిరి కోరారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది ఆర్యవైశ్య సంఘం నాయకుడు రాము





ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11) సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న ధనలక్ష్మికి పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో అభినందన, సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పాపిశెట్టి రాము, శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ధనలక్ష్మి ని పూలమాలలు ,శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం రాము మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని, గురువు లె గొప్ప మార్గదర్శకులని ఆయన గుర్తు చేశారు. ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో పవిత్రమైందని భవిష్యత్తు తరాలను ఉన్నతంగా తీర్చిదిద్ది అరుదైన గౌరవం గురువులకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు విద్యకు పెద్దపీట వేస్తూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ పద్మజ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియాను అందించాలి

- రైతు సంఘం జిల్లా అద్యక్షుడు కొంతం మాధవరెడ్డి
- మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా
- అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11) : రైతులందరికీ సరిపడా యూరియాను అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా అద్యక్షుడు కొంతం మాధవరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎంవివి ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని రైతులు సహకార సంఘ భవనాల వద్ద రైతులు తెల్లవారుజాము నుంచే యూరియా బస్తాల కోసం క్యూ లైన్‌లు కట్టి పడిగాపులు కాస్తున్నారని , అయినా వారి బాధలు పట్టించుకునే వారే లేకుండాపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం యూరియా కొరత లేదని, రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ప్రకటనలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. యూరియా కొరతను అడ్డంపెట్టుకొని ప్రైవేట్ వ్యాపారులు జిల్లాలో అనేక చోట్ల బ్లాక్‌లో అమ్ముతూ, బస్తాకు 70శాతం అదనంగా డబ్బులు వసూలు చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని చేస్తున్నారని అన్నారు. రైతులను పట్టించుకోని ఏ ప్రభుత్వానికి మనుగడ ఉండదని, రైతుల ఉసురు పోసుకోవద్దని , రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మర్చిపోవద్దన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోకుండా మొద్దు నిద్రను వీడి తక్షణమే రైతులందరికీ సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యక్షులు చల్లా నారాయణ రెడ్డి, నాయకులు బాలయ్య, శ్రీనివాస్, చంద్రవాణి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోచమోని నీలమ్మ, మండల కార్యదర్శి బాలయ్య, నాయకులు బాల్‌రెడ్డి, నరేందర్, ఎల్లేష్, ఎండీ అలీమొద్దీన్, రాజు, అనంతరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ శిఖరాలకు మార్గం ఉత్తమ విద్యనే



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11): ఉన్నత స్థాయికి చేరేందుకు పునాదిరాయి విద్యార్థి దశయే అన్న విషయాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గుర్తించాలని విశ్వ మానవ సంక్షేమ సంఘం స్థాపకులు మస్తాన్ రావు పిలుపునిచ్చారు. యాచారం మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ట్యూషన్ కేంద్రంను గురువారం వెన్నెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.విద్యార్థులు , వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రారంభించిన కార్యక్రమంలో ఫౌండేషన్ వక్తలు మాట్లాడుతూ... చిన్నతనం నుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా పరుగులు తీయాలని, చదువు ఒక అక్షర జ్ఞానమే కాకుండా, ప్రపంచ, దేశ, రాష్ట్ర అభివృద్ధిలో కీలకమని, గ్రామస్థాయిలో చదువుపై అవగాహన పెరిగి, గ్రామీణ వ్యవస్థలో అభివృద్ధి జరగాలని, విద్యార్థుల్లో విజ్ఞానం పెంచేందుకు మునుముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని వెన్నెల ఫౌండేషన్ తెలిపారు.




గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)విగ్నేశ్వర నగర్ కాలనీ లోని గణనాథుడి లడ్డూ ప్రసాదాన్ని వేలంపాటలో కె .కృష్ణబాబు 75 వేల రూపాయలకి వేలంపాటలో కైవసం చేసుకున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

## ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు





శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్11): మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ శామీర్ పేట రాజీవ్ రహదారిపై అతివేగంతో వస్తున్న వాహనాల వల్ల ప్రజలు తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని శామీర్ పేట బిజెపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ ఈటెల రాజేందర్ ఏసీపీతో ఫోన్లో మాట్లాడి శామీర్ పేట వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ఎంపీ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు అని బిజెపి నాయకులు తెలిపారు . అనంతరం తూముకుంట మున్సిపల్ కమిషనర్ ఎం. ఎన్. ఆర్. జ్యోతి ని కలిసి రాజీవ్ రహదారిపై ప్రమాదాలు జరగకుండా రేడియల్ స్పీడ్ బ్రేకర్లు, సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. కలిసిన వారిలో బిజెపి నాయకులు శివ, పవన్ గౌడ్, విష్ణు, శ్రీకాంత్, కిరణ్ లు ఉన్నారు.

# తుర్క కాశ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : ఎస్.కె. మౌలానా

## ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి వినతిపత్రం



శామీర్‌పేట్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11): తుర్క కాశ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా తుర్క కాశ సంఘం అధ్యక్షులు ఎస్.కె. మౌలానా కోరారు. గురువారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ %-% "45 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి పెన్షన్ కల్పించాలి. రాయి కొట్టే కార్మికుడు ప్రమాదవశాత్తు గాయపడితే వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలి. అలాగే ప్రభుత్వ భూముల్లో ఉన్న గుట్టలను మా సంఘం సొసైటీలకు కేటాయించాలి" అని డిమాండ్ చేశారు. తాము ప్రస్తావించిన సమస్యలను ఎమ్మెల్యే మల్లారెడ్డి శ్రద్ధగా విన్నారని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారని మౌలానా తెలిపారు.

కలిసిన వారిలో మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి, మాజీ వార్డు సభ్యులు యాదగిరి, లక్ష్మాపూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు గౌటే గోపాల్, నాయకులు భూపాల్ రెడ్డి, యు. రాములు గౌడ్, మర్యాల వీరేశం గుప్తా, తుర్క కాశ సంఘం నాయకులు ఉన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు - హెచ్‌సీ ఎల్‌టెక్‌బీ ఆధ్వర్యంలో జాబ్ మేళా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11):ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు హెచ్సీఎల్ టెక్బీ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ శనివారం రోజున కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి యం.కిషన్ మరియు ఆ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా సాఫ్ట్వేర్ రంగంలో ఐటి/డిపివో పోస్టుల నియామకానికి అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులందరికీ ఇందులో పాల్గొనే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.

అర్హతలు MPC, BiPC, CEC, HEC, వొకేషనల్ గ్రూపులలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉండాలి. 2024 లేదా 2025లో కనీసం 75% మార్కులు సాధించిన విద్యార్థులందరూ అర్హులు. అవసరమైన పత్రాలు జాబ్ మేళాకు హాజరయ్యే విద్యార్థులు పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, ఇంటర్మీడియట్ పాస్ ఆన్లైన్ సర్టిఫికెట్ నకలు, ఆధార్ కార్డు నకలు, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలి. కార్యక్రమ వివరాలు తేదీ: సెప్టెంబర్ 13, శనివారంస్థలం: Govt Jr College, Kukatpally ఆయోజకులు: HCL TechBee Programme రిజిస్ట్రేషన్ సంప్రదించవలసిన నంబర్లు ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా ఆన్లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ లింక్: %https://bit.ly/HCLTB-Telangana% పూర్తి వివరాలకు 9063564875, 7981834205, 7674007616 నంబర్లను సంప్రదించవచ్చని రాఘవేంద్ర (హెచ్‌సిఎల్ ఎరియా ప్రతినిధి) తెలిపారు. "ఈ అవకాశాన్ని విద్యార్థులు తప్పక సద్వినియోగం చేసుకోవాలి" అని డిఐఈఓ కిషన్ తెలిపారు.

# సెరినిటీ పాఠశాల బాలబాలికలు కబడ్డీలో అణిముత్యాలు




కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 11): 69వ ఎస్.జి. ఎఫ్ జోనల్ క్రీడా పోటీలు చిర్యాల్ డివైన్ గ్రెస్ ఇంటర్ నేషనల్ పాఠశాల్లో జరిగాయి. మూడు రోజులుగా జరుగుతున్న జోనల్ పోటీలు గురువారంతో ముగిశాయి. కాగా కబడ్డీ ఆటలో అండర్ 17 బాలికలు అండర్ 14 ఛాంపియన్ షిప్ విజేతలుగా కీసర సెరినిటీ పాఠశాల విజయకేతనం ఎగురవేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికి కీసర సెరినిటీ పాఠశాల నాలుగు టోర్న మెంట్స్ కబడ్డీ ఆటలో విజయకేతనం ఎగరవేశారు. జిల్లాస్థాయికి పాఠశాల తరపునుండి కబడ్డి మరియు ఖో, ఖో లో పదిమంది బాల బాలకులు ఎంపికయ్యారు.గత సంవవ్సరం రాష్ట్రస్థాయిలో ముగ్గురు బాలచాల్నాలు తృతియ బహుమతి గెలుపొందారు.బాలికల విభాగంలో కావ్యశ్రీ మరియు జాహ్నవి .బాలుర విభాగంలో జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు 2) బాలికల విభాగంలో భవ్యజేవిత, బాలచరణ్య, అమ్యూ, (ప్రవలిక, రిషిక మరియు వర్షతో, ప్రశాంత్) బాలుర విభాగంలో బాను ప్రసాద్, యస్యాంలి, అనేష్, ప్ర ఎంపికయ్యారుఈ సందర్భంగా క్రీడాకారులను సెరినిటీ పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ హూసాద్ రావు, ప్రిన్స్ పాక్ మరు సూపన్ అడ్మిస్ట్రేషన్ ఫాదర్ కుమార్ మరియు పిఈటి వెంకటేష్ లు అభినందించారు.

# రైతుల యూరియా కష్టాలు తీరేది ఎన్నడో...?

## యూరియా కోసం బారులు తీరిన రైతులు



పూడూర్ ,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13):యూరియా కోసం రైతులు హరిగోస పడుతున్నారు. ప్రభుత్వం,అధికారులు ఏమి పట్టనట్టుగా నిమ్మకు నిరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. గురువారం మండల పరిధిలోని మన్నెగూడ (ఆగ్రోస్) రైతు సేవ కేంద్రం వద్ద ఎరువుల కోసం రైతులు పడిగాపులు కాసారు. ఒక్కసారిగా రైతులు వందలాదిగా కదలిరాగా యూరియా సరిపడా లేనందున పోలీసులు పహార కాసారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు పంటలన్నీ నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. మూడు రోజులుగా మళ్లీ భారీ వర్షాలు కురుస్తుండడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.భారీ వర్షాల కారణంగా పత్తి.వరి. మొక్కజొన్న వంటి పంటలు నీట మునిగి అన్నదాతలు కష్టాల్లో కురుకు పోయారు. రైతులు వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. యూరియా కొరత కారణంగా ఒక్కొక్కరికి 2 బస్తాల యూరియా పంపిణీ చేశారు.యూరియా లేదని రైతులు ఆందోళన చెందు తుంటే, అధికారులేమో యూరియా కొరతా లేదని చెప్తున్నారు.పంటలు చేతికి వచ్చే సమయంలో ఎరువులు అందక పంటలు ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు.ప్రజా పాలన పేరుతో రైతులను రేవంత్ సర్కారు మోసం చేస్తుందని పలువురు మండిపడ్డారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారులు యూరియా కొరతను తగ్గించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా అందుబాటులోకి యూరియా

## కాంగ్రెస్ మండల నాయకులు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):రైతులకు ఇబ్బంది లేకుండా అందుబాటులోకి నేడు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో 200 క్వింటల్ అందుబాటులోకి తీసుకువస్తామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... రైతులకు ఇబ్బంది లేకుండా ఇప్పటివరకు 670 క్వింటల్ యూరియా సప్లై చేసినట్లు వారు తెలిపారు. రైతుల అవసరాల మేరకు మరింత యూరియా అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు తెలిపారు. ఈ విషయంపై ప్రతిపక్ష పార్టీలో రాద్ధాంతం చేస్తున్నాయని వారు మండిపడ్డారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మహేష్, చౌడపూర్ ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి గుంతలు పూడ్చిన ఆర్అండ్‌బి అధికారులు

## ప్రజల ఫిర్యాదుతో వెంటనే స్పందన



మేడ్చల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11):మేడ్చల్ పురపాలక పరిధిలోని పూడూరు%-%మునిరాబాద్ రహదారి భారీ వర్షాల కారణంగా గుంతలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిపై ప్రయాణం కష్టసాధ్యమై, పెద్ద వాహనాలు గుంతల్లో ఇరుక్కుపోవడంతో యజమానులు ఆందోళన చెందుతున్నారు.కొత్తగా వెలిసిన వెంచర్ యాజమానులు రహదారి కిరువైపులా వర్షపు నీరు వెళ్లే కాలువను పూడ్చి సీసీ రోడ్డు వేసిన కారణంగా వర్షపు నీరు రోడ్డుపైనే నిల్వ కావడం మొదలైంది. ఫలితంగా లక్షల రూపాయలు వెచ్చించి వేసిన రహదారి కొద్ది కాలంలోనే దెబ్బతిని గుంతల మయమైంది. ఈ సమస్యపై స్థానిక ప్రజలు ఫిర్యాదు చేయడంతో ఆర్అండ్‌బి అధికారులు హుటాహుటిన స్పందించారు. జెసిబి వాహనంతో రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చడంతో పాటు, రహదారి ఇరువైపులా వర్షపు నీరు వెళ్లేలా కాలువలను తిరిగి ఏర్పాటు చేశారు. గురువారం అధికారులు తీసుకున్న ఈ చర్యతో ప్రయాణికులు ఉపశమనం పొందారు.

# తాండూరు నియోజకవర్గంలో మళ్ళీ "దంచి "కొడుతున్న వర్షాలు...



▶▶ జోరు వానలో యూరియా కోసం లైన్లు కట్టిన రైతులు

▶▶ పొంగి పొర్లుతున్న నదులు, వాగులు

▶▶ నీటిలో తెలడుతున్న పలు రకాల పంటలు

▶▶ అస్త వ్యస్తంగా తయారైన రోడ్లు

తాండూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11):వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం లో మళ్ళీ ఏడాతేరిపి లేకుండా వర్షాలు దంచి కొడుతున్నాయి.మూడు నాలుగు రోజుల పాటు గ్యాబ్ ఇచ్చిన వర్షాలు మళ్ళీ గురువారం నాడు ఉదయం నుండి ఏకాధటిగా జోరుగా వర్షం కురుస్తుంది. కొద్ది పాటిగా కూడా గ్యాబ్ లేకుండా కురుస్తున్న వర్షంతో రైతులు, ప్రజలు బేంబేలెత్తి పోతున్నారు. కొన్ని రోజుల గా నుండి యూరియా కోసం రోదిస్తున్న రైతులు గురువారం నాడు జోరుగా కురిసిన వర్షంలో కూడా యూరియా కోసం లైన్లు కట్టారు.మండల కేంద్రమైన పెద్దేముల్ లోని సొసైటీ కి కొద్దిపాటి యూరియా రావడంతో పెద్ద ఎత్తున రైతులు అక్కడకు చేరుకొని లైన్లో నిలిచారు. మిగితా ప్రాంతాలలో కూడా అదే పరిస్థితి నెలకొంది జోరుగా కుర్పిన్గా వర్షంతో అక్కడక్కడా కొద్దిపాటిగా ఉన్న కంది, పత్తి, మక్కజొన్న, పంటలు, పొలాల్లో నిలిచిపోయిన వర్షం నీటిలో తెలడుతున్నాయి. చేతికందుతూ కళ్ళల్లో ఉన్న పెసర, మినుము, పంటలు నీళ్ళల్లో కలిసిపోయాయి ఉల్లి గడ్డ నారు పెంచిన రైతులకు మరింత నష్టం వాటిల్లింది.నారు పూర్తిగా నీళ్ళల్లో మునిగి పోవడంతో రైతులు లబోదిబో అంటున్నారు. రైతుల పరిస్థితి ఇలా ఉంటే తాండూరు ప్రాంతం నుండి ప్రవహించే కాగ్నా నది పొంగి పోర్లు తుంది. తాండూరు మండలం లోని బెల్కటూరు, అల్లాపూర్, దగ్గర గల ప్రధాన రోడ్లకు ఉన్న బ్రిడ్జి లపై నీరు పెద్ద ఎత్తున ప్రవహించడతో రాక పోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. తాండూరు నుండి హైదరాబాద్ మార్గంలో వెళ్లే రోడ్డు మరీ ఘోరంగా తయారైంది.ఈ రోడ్డును అర కోరగా మారమ్మతులు చేయడంతో రోడ్డు పైన బాగా నీరు నిలువడంతో రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి.ఈ జోరు హెూరు వర్షంతో తాండూరు టౌన్ లోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న కాలనీలలో నీరు నిల్చి పోవడం, రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. ఈ జోరు వర్షలో రైతులు, ప్రజలు నానా అవస్థలు పడుతున్న ప్రభుత్వయంత్రంగం చర్యలు చేపట్టడం లేదు అని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



## దిడ్డి వాగులో వ్యక్తి గల్లంతు..

▶▶ సంగెంకలాన్ గ్రామంలో ఉద్రిక్తత

▶▶ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

▶▶ అప్రమత్తమైన అధికారులు, గాలింపు చర్యలు ముమ్మరం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11): తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో ఓ వ్యక్తి గల్లంతు అయ్యాడు. ఈ సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది.ఉదయం నుంచి మండలంలో భారీ వర్షం కురిసింది. వర్షాల వల్ల సంగెంకలాన్ గ్రామ సమీపంలోని దిడ్డి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. సాయంత్రం వేళ గ్రామానికి చెందిన మొగులప్ప అనే వ్యక్తి పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా వాగులో గల్లంతు అయినట్లు గ్రామంలో ప్రచారం జరిగింది. డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ సంగెం రవీందర్ గౌడ్ ఆయన గ్రామంలో సంఘటన చోటు చేసుకోవడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెంటనే వికారాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీల దృష్టికి తీసుకెళ్లారు. వారు తాండూరు రెవెన్యూ, పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో తహసీల్దార్, రూరల్ సీఐ నగేష్, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. మరోవైపు వాగులో గల్లంతు అయిన వ్యక్తి మొగలప్పనా, లేదా మరో వ్యక్తా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్పష్టత రావాలంటే మరికొద్ది సేపు వేచి చూడాలి.

### మల్లారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ సీఎం కేసీఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11):మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శుభా కాంక్షలు తెలిపారు. గురువారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మల్లారెడ్డి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆత్మీయంగా మాట్లాడి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో నిరంతరం కృషి చేస్తూ ప్రజల ఆశీర్వాదాలు పొందాలని ఆకాంక్షించారు.తన పుట్టినరోజు సందర్భంగా కేసీఆర్‌ను కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే మల్లారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.

## వర్షం వస్తే నీరంతా పాఠశాల ఆవరణలోకే

★ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు

★85 మంది విద్యార్థులకు రెండు గదులు, శిథిలావస్థలో గదులు



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెం బర్ 11): వర్షం పడిం దంటే చాలు నీరంతా పాఠశాల ఆవరణ లోకే. మండ లంలోని పులి మామిడి ప్రాథమిక పాఠ శాలలో 85 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 5 తరగతులు ఉన్న 2 తరగతి గదులు మాత్రమే అనుకూలంగా ఉన్నాయి. మిగతా గదులు శిథిలావస్థలోకి వచ్చాయి. పాఠశాలకు కిచ్చెన్ షెడ్ లేదు, టాయిలెట్స్‌కు కూడా సరిగా లేవు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని పాఠశాలకు సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### కాచవాని సింగారంలో ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణాల కూల్చివేత



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని కాచవాని సింగారం గ్రామంలో సర్వే నెంబర్ 66లో ప్రభుత్వ భూమిపై అక్రమంగా నిర్మించిన బేసిమెంట్లను రెవెన్యూ శాఖ, మున్సిపల్ అధికారులు గురువారం కూల్చివేశారు. తహసీల్దార్ డి.ఎస్.రజని, మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి రాం నేతృత్వంలో మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందితో కలిసి జేసిబీల సహాయంతో కట్టడాలను కూల్చివేశారు. ప్రభుత్వం చెందిన భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రజని హెచ్చరించారు. ప్రభుత్వ భూములపై ఎటువంటి ఆక్రమణలు సహించబోమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, సిబ్బంది రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వల నిధులతో గ్రామాల అభివృద్ధి -ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11): కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తానని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో ఎంపీ నిధులు రూ.5లక్షలతో సీసీ రోడ్డు, తంగడపల్లిలో రూ.9లక్షలతో అండర్ డ్రైనేజీ పనులను గురువారం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నంతో కలిసి ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున్న నిధులు మంజూరు చేస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం వాటా అధికంగా ఉందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీకాంత్, మాజీ మండల అధ్యక్షులు పాండురంగారెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి జి.వెంకటరెడ్డి, నాయకులు క్రిష్ణ, శర్వలింగం, ఆంజనేయులుగౌడ్, కృష్ణగౌడ్, ఇంద్రసేనారెడ్డి, మధుసూదనరెడ్డి, కృష్ణమోహన్, ఆశోక్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామి సామాజిక తనిఖీ



కొందుర్గు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో భాగంగా నిర్వహించిన పనులపై గురువారం కొందుర్గు మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం సమావేశపు మందిరంలో 15వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన పనులపై చేసిన తనిఖీ వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సుహాసిని, అంబుడ్స్‌మెన్ సునిత, జిల్లా విజిలెన్స్ అధికారి కొండయ్య, క్లస్టర్ ఏపీడీ చరణ్, సామాజిక తనిఖీ ఎస్ఆర్పీ నరేందర్, ఏపీవో నర్సింగ్‌రావు, అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 225 బస్తాలు ...400 మంది రైతులు

▶▶ వర్షంలో తడుస్తూ యూరియ కోసం బారులు తీరిన రైతులు ▶▶ ఆర కోర ఎరువులతో ప్రభుత్వం పై మండి పడుతున్న రైతన్నలు ▶▶ యూరియ కోసం అన్నధాతల అరిగోసలు





పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)ః యూరియ కోసం అన్నధాతలకు సమస్యలు తప్పడం లేదు. ఎరువుల సమస్య రైతన్నలు పట్టి పీడిస్తుంది. వ్యవసాయమే సర్వస్వం అనే భావించే రైతన్నలు వర్షంను కూడ లెక్క చేయకుండా ఎరువుల కోసం బారులు తీరారు. పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంకు యూరియ ఎరువులు వచ్చాయంటే తెల్ల వారు జామునుంచే బారులు నిలబడి పడిగాపులు కాస్తున్నారు.కాని ప్రభుత్వం మాత్రం రైతుల గోస పట్టించుకోడం లేదని పలు గ్రామాల రైతులు దుమ్మెత్తి పోస్తున్నారు.ఇలాంటి ప్రభుత్వం, ఇలాంటి పాలనను ఏ నాడు చూడలేదని రైతులు వాపోతున్నారు.పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంకు గురువారం 225 బస్తాల యూరియ ఎరువులు రావడంతో మండలంలోని మంబాపూర్, పెద్దేముల్, జనగాం, మారేపల్లి, గాజీపూర్, బుద్దారం ,రుద్రారం, గోపాల్‌పూర్, నాగులపల్లి, కందనెల్లి, కందనెల్లితండా, ఇందూరు, హన్మాపూర్, ఆత్కూర్, గోట్లపల్లి, గిర్మాపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు ఉదయం 6 గంటలకే ఎరువుల కోసం సుమారు 400లకు పైగా రైతులు బారులు తీరారు.సుమారు నాలుగు గంటలకు పైగా వేయి ఉన్నారు. అధికారులు ఉదయం 9గంటల తరువాత రావడం ... అదే సమయంలో వర్షం కురియడంతో రైతులు వర్షాలను లెకచేయకుండా బారులు తీరారు.తీర అధికారులు మాత్రం ఒక్క ఆధార్‌కార్డుకు ఒక్క యూరియ బస్తా ఇవ్వడంతో దీంతో రైతులు ప్రభుత్వం, అధికారులపై మండి పడుతున్నారు.ఎరువుల కోసం రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే కనీస రెవెన్యూ, వ్యవసాయ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు. పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంలో పాతవి ఐదు బస్తాలు, కొత్తగ వచ్చినవి 225 బస్తాలు రావడంతో మొత్తం 230 బస్తాల యూరియ రైతులకు పంపిణి చేయడం జరిగిందని, మళ్లీ త్వరలో రాబోతుందని ఎఫ్ఎస్‌సీఎస్ మేనేజర్ మురలీగౌడ్ తెలియచేశారు. మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం చాలి చాలని ఎరువులు అందచేయడంతో సరైన సమయానికి పంటలకు ఎరువులు వేయక, దిగుబడి రాక , లాగోడికి పెట్టిన అప్పులు ముప్పవుతున్నాయని అంటున్నారు. రెండు, మూడు సార్లు ఎరువుల కోసం బారులు తీస్తే ,ఓ పట్టా పాస్‌బుక్ పై ఓ బస్తా యూరియ అందచేస్తే ఏ పంటలకు ఎంత వేయాలని రైతులు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వం రైతుల గోసను పట్టించుకోక పోవడం సిగ్గు చేటని అంటున్నారు. అదే ఎరువులను మార్కెట్లో విక్రయాలు చేస్తే ఇంత ఇబ్బందులు వచ్చేది కాదని పలు గ్రామాల రైతులు అంటున్నారు.పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయాలు చేసిన అనుకున్నంత స్టాక్ లేక పోవడంతో బ్యాంకు సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చె యూరియ ఎరువులను ఒకే సారి 500 నుండి 1000 బస్తాల వరకు పంపిని చేస్తే రైతులకు కనీసం రెండు లేదా, మూడు బాస్తాలు అందేదని రైతులు అంటున్నారు. ప్రస్తుతం కురుస్తన్న అడప దడప వర్షాలకు రైతులు చెరుకు, వరి, పత్తి, కంది పంటలకు ఎరువుల అందక తహ తహలాడుతున్నారు. కనీస ఎకరాకు సుమారు మూడు నుండి ఐదు నాలుగు బస్తాల వరకు ఎరువులు అవసరం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎరువుల సమస్యను తీర్చాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి రైతులకు ఎరువుల సమస్యలు రాకుండా చుడాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

### 14 న నిర్వహించే లైసెన్స్‌డ్ సర్వేయర్ల సప్లమెంటరీ పరీక్షను

# సజావుగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11): సెప్టెంబర్ 14న నిర్వహించే లైసెన్స్‌డ్ సర్వేయర్ల సప్లిమెంటరీ పరీక్షను సజావుగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు.గురువారం సెప్టెంబర్ 14న నిర్వహించే లైసెన్స్‌డ్ సర్వేయర్ల సప్లిమెంటరీ పరీక్ష నిర్వహణకు సంబంధించి అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సమన్వయ సమావేశ నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... పరీక్షను సజావుగా నిర్వహించేందుకు గాను అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.థియరీ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు, ప్లాటింగ్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల పరీక్షలో ఉత్తీర్ణత సాధించని 76 మంది థియరీ అభ్యర్థులు, 92 మంది ప్లాటింగ్ అభ్యర్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.పరీక్షలు నిర్వహణలో ఎటువంటి కాపీయింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఏదేని ప్రభుత్వ గుర్తింపు కార్డును తీసుకురావాలని ఆయన సూచించారు. పరీక్ష రోజున నిరంతర విద్యుత్తు ఉండేలా రేపు జాగ్రత్తగా తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. పరీక్ష కేంద్ర పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ కు సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు వైద్య సిబ్బందిని నియమించాలని డిఎంహెచ్ఓ లలితా దేవికి సూచించారు. పరీక్ష కేంద్రం వద్దకు ఇతరులు ప్రవేశించకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.సమన్వయ సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సి. రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియ ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు

### – బీసీ కమీషన్ మాజీ సభ్యుడు శుభ ప్రద్ పటేల్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)ః రైతులకు యూరియ ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేత కావడం లేదని బీసీ కమీషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ గురువారం ఓ ప్రకటనలో తెలియచేశారు.రైతులను ఆదుకోని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలన్నారు.యూరియ కోసం రైతులు ఖరీఫ్ పంటలు సాగు చేసిన నాటి నుండి నానా ఇబ్బందులు పడుతుంటే యూరియ ఎరువులు పంపిణి చేయక పోవడం సిగ్గు చేటన్నారు. ఒక్క సంచి యూరియ కోసం రోజుల తరబడి వేచి ఉండవలసి వస్తుందని మండి పడుతున్నారు.గత ప్రభుత్వంలో ఖరీఫ్ పంటలు సాగు చేయక ముందే విత్తనాలతో పాటు, ఎరువులు కూడ సిద్దంగా ఉంచేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీసం రైతులకు ఓ సంచి యూరియ అందకపోవడం ఎంత వరకు న్యాయ అంటున్నారు.ఒక్క సంచి యూరియ కోసం నాలుగు గంటలు సహకార సంఘాల వద్ద బారులు తీరిన అందడం లేదని,దీంతో రైతులు పంటలు ఏలా సాగుచేసుకోవాలన్నారు.గురువారం పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంలో 225 బస్తాల యూరియను ప్రభుత్వం పంపిని చేస్తే, సుమారు 400 మంది రైతులు యూరియ కోసం వర్షాలు లెక్క చేయకుండా బారులు తీరిన రైతుల సమస్యలు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో10 ఏళ్ల పాలనలో రైతులకు ఎరువులతో పాటు విత్తనాలు కూడ సరైన సమయంలో అందచేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కోంత మంది రైతులు ఇప్పటి వరకు వరి, పత్తి, చెరుకు పంటలతో పాటు ఇతర పంటలకు యూరియ అందక వేయని పరిస్థితులు ఉన్నాయని గుర్తు చేశారు.ఇప్పటి కైన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు యూరియ అందచేయాలని కోరుతున్నారు.



# పర్యావరణాన్ని కాపాడుకుందాం

-కందుకూరు గురుకులంలో మొక్కల పెంపకం కార్యక్రమం
-కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ బి.రామయ్య
-విద్యార్థులకు అవగాహన కల్పించిన ఆవుల సైదులు



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11) పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బి రామయ్య అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కందుకూరు ఎస్సీ గురుకుల పాఠశాలలో ఆవరణలో గురువారం ప్రిన్సిపల్ బి.రామయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కల పెంపకం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఇ.టి.ఎల్.ఎ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు మాట్లాడుతూ.. విద్యార్థులకు మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. కాలానుగుణంగా మారుతున్న నేటి సమాజంలో పర్యావరణం కలుషితమవుతున్నదని తద్వారా మానవులు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారన్నారు. మొక్కల పెంపకం ద్వారా మానవజాతి పర్యావరణం కాలుష్యం బారిన పడకుండా కాపాడవచ్చని, అందుకే ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కను నాటి, దానిని పెంచి పెద్దగా చేసే బాధ్యత తీసుకోవాలని తద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులతో "చెట్లు ఉంటే క్షేమం – లేకుంటే క్షామం" , "పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లు" , "చెట్లను పెంచు – ఆరోగ్యం పంచు" మొదలగు నినాదాలు చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు రమేష్, శ్రీను, జ్ఞాన ప్రకాష్, మోతిలాల్, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : వనస్థలిపురం సీఐ మహేష్





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 11) : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వనస్థలిపురం సీఐ మహేష్ పిలుపునిచ్చారు.గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ ఇందిరమ్మ కాలనీలో స్థానిక ప్రజలకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ సీనియర్ నేత, కౌన్సిల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో సీఐ మహేష్ మాట్లాడుతూ యువత అనవసర వివాదాల్లో తలదూర్చి, భవిష్యత్ పాడు చేసుకోవద్దని సూచించారు.గొడవలు, మద్యపానం, గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇంది రమ్మ కాలనీలో జరిగిన గొడవలు తమ దృష్టిలో ఉన్నాయని తెలిపారు. నిందితులపై తగు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.తప్పు చేసిన వారు ఎంతటి వారైన చట్టానికి అతీతులు కాదని, ఎవరి ప్రలోభాలకు పోలీసులు తలొగ్గరని తేల్చి చెప్పారు.గొడవకు సంబంధించి అన్ని దృశ్యాలు సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయని, అవి కోర్టుకు సమర్పించి, నిందితులకు శిక్షపడేలా చూస్తామన్నారు.ఎవరు ఎలాంటి అపోహలకు గురికావొద్దని, అనవసరంగా గొడవలకు దిగి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనిల్, నాయకులు వెంకటేశ్, బాలకృష్ణ,హనుమంత్ గౌడ్, మహేష్ గౌడ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సిటిజన్స్, కాగ్నిజెంట్ సంస్థల సహకారంతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

**★సిటిజన్స్, కాగ్నిజెంట్ భాగస్వామ్యంతో తెలంగాణలో వెనుకబడిన వర్గాల కళాశాల విద్యార్థులకు టెక్నాలజీ రంగంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ**



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11) సిటిజన్స్ కాగ్నిజెంట్ భాగస్వామ్యంతో తెలంగాణలో వెనుకబడిన వర్గాల కళాశాల విద్యార్థులకు టెక్నాలజీ రంగంలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కాగ్నిజెంట్ ( ఎన్ ఏ ఎస్ డి ఏ క్యూ: సి టి ఎస్ హెచ్) సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జి సి సి) భాగస్వామ్యంతో తెలంగాణలోని గ్రామీణ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు నైపుణ్య శిక్షణ తో పాటు ఉద్యోగావకాశాలు కల్పించడానికి తమ ఫ్లాగ్‌షిప్ 'ఔట్రీచ్' కార్యక్రమాన్ని 2019లో హైదరాబాద్‌లో ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలో ఇప్పటి వరకూ 4,000 మందికి పైగా విద్యార్థులు లబ్ధి పొందారన్నారు. కాగ్నిజెంట్‌లో టెక్నాలజీ విభాగంలో ఉద్యోగాలు పొందిన 478 మందిలో 92% మంది మహిళలే కావడం విశేషం. దేశవ్యాప్తంగా 100కు పైగా కళాశాలలు స్వచ్ఛంద సంస్థలతో భాగస్వామ్యం తో 60,000 మంది విద్యార్థులకు ఈ సేవలు అందిస్తున్నామన్నారు. కాగ్నిజెంట్ యొక్క ఔట్రీచ్ కార్యక్రమంతో భాగస్వామ్యం తమ వ్యాపార లక్ష్యాలను సమాజాలకు విస్తరించడానికి వీలు కల్పిస్తుంది అని సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ – సెక్యూరిటీ హెడ్ మైఖేల్ రట్లెడ్జ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.భారతదేశంలో తమ స్వచ్ఛంద సేవలకు ఇది ఒక ప్రారంభం అని పేర్కొన్నారు. జీసీసీ అసోసియేట్‌లు తమ సమయాన్ని, నైపుణ్యాన్ని వెచ్చించి విద్యార్థులకు కొత్త అవకాశాలను అందిస్తున్నారు. విద్యార్థులు సాంకేతిక రంగంలో రాణించడానికి అసోసియేట్‌లు సహాయం చేయడం తమకు గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ సహకారంలో భాగంగా సిటిజన్స్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ఉద్యోగులు ప్రతి వారం స్వచ్ఛందంగా శిక్షకులుగా వ్యవహరిస్తారు. వీరు గ్రామీణ గిరిజన ప్రాంతాల విద్యార్థులకు ఉపాధి కల్పన కోసం ఐదు దశల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులకు ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో అవసరమైన జెనరేటివ్ ఏఐ (కృత్రిమ మేధస్సు) గురించి పరిచయం చెయ్యడంతోపాటు ఉద్యోగ సాధనకు తప్పనిసరి అయిన కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ (ఉదాహరణకు సమయపాలన టీం వర్క్)పై దృష్టి పెడతారు. అంతేకాకుండా నిజ జీవితంలో ఉపయోగపడే జీవిత నైపుణ్యాలను కూడా నేర్పిస్తారు అని వెల్లడించారు. శిక్షణలో భాగంగా ఉద్యోగ నియామకాలకు ప్రామాణికంగా పరిగణించే ఏ ఎం సి ఏ టి వంటి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తారు అని చెప్పారు. సమగ్ర శిక్షణా కార్యక్రమం విద్యార్థులకు కేవలం సాంకేతిక నైపుణ్యాలను మాత్రమే కాకుండా, వారి వ్యక్తిత్వ వికాసానికి, ఉద్యోగాలు పొందడానికి అవసరమైన అన్ని రకాల సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందన్నారు.కాగ్నిజెంట్ అమెరికా ప్రెసిడెంట్ సూర్య గుమ్మడి మాట్లాడుతూ.. ఉద్యోగులు తమ మార్గదర్శకత్వ నైపుణ్యాలతో సమాజాలను ఉన్నత స్థితికి చేర్చడానికి అవకాశాల మార్గాలను సృష్టించేందుకు కాగ్నిజెంట్ ఔట్రీచ్ కార్యక్రమం ఒక శక్తివంతమైనది అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని సిటిజన్స్ జీసీసీతో తమ భాగస్వామ్యం ఈ లక్ష్యాన్ని మరింత బలపరుస్తుందన్నారు. ముఖ్యంగా వెనకబడిన ప్రాంతాల్లోని యువత సాంకేతిక రంగంలో ఉద్యోగ అవకాశాలు సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను ఆత్మవిశ్వాసాన్ని కల్పించడానికి ఉమ్మడి కార్యాచరణతో కలిసి పని చేస్తున్నామని. తద్వారా నైపుణ్యాలు పరిశ్రమ మధ్య ఉన్న అంతరాన్ని భర్తీ చేస్తున్నామని సూచించారు. అత్యవసరమైన చోట తమ సేవలు విస్తరిస్తామని తెలిపారు. సిటిజన్స్–కాగ్నిజెంట్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ హైదరాబాద్‌లో ఏప్రిల్ 2025న ప్రారంభమైందన్నారు. ఈ కేంద్రం సిటిజన్స్ డిజిటల్ పరివర్తన, సాంకేతిక ఆధునికీకరణకు మద్దతు ఇచ్చే ఒక నెక్స్ట్ జనరేషన్ ఆవిష్కరణల కేంద్రంగా పనిచేస్తుంది అని స్పష్టం చేశారు. మార్చి 2026 నాటికి ఈ జిసిసిలో ఐటీ డేటా, అనలిటిక్స్ విభాగాలలో నిపుణుల సంఖ్య 1,000కి చేరుకుంటుందని వ్యాఖ్యానించారు. కాగ్నిజెంట్ ఔట్రీచ్ అనేది ఉద్యోగుల భాగస్వామ్యంతో పనిచేసే ఒక అంతర్జాతీయ స్వచ్ఛంద వేదిక అని పేర్కొన్నారు. ఈ సంస్థ విద్య, ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాల ద్వారా డిజిటల్ అవకాశాలు అందరికీ అందుబాటులో ఉండేలా. సమాజ అభివృద్ధికి తోడ్పడటానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిటిజన్స్, కాగ్నిజెంట్ సంస్థ ప్రతినిధులు, ఉద్యోగులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

**–ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రెషర్స్ డే**




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11)ః విద్యార్థులు క్రమశిక్షణతో చదవి ఉన్నత స్థానాలకు ఎదగాలని వికారాబాద్ ఎస్ఏపీ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపల్ దేవకీ దేవి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత అన్నారు. గురువారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రెషర్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ.... విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదవాలని సూచించారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, కళాశాల విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే వేదిక అని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్ణయించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. కళాశాల జీవితాన్ని, ప్రతిభను వెలికితీయడానికి ఉపయోగపడుతుందన్నారు. విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని తెలిపారు. అనంతరం అధ్యాపకులు డా.రమేష్‌బాబు, డా.మాలిక్, ఏ.కవిత మాట్లాడుతూ.... చదువుతో పాటు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు, ఇతర సహాయ పాఠ్యా కార్యకలాపాలలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నాలన్నారు.ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నాణ్యమైన ఆహారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు పలు సంస్కృతి కార్యక్రమాలతో పాటు ఆటపాటలతో అలరించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

# తొందరలోనే 20వేల మంది బంజారాలతో ఎల్‌హెచ్‌పిఎస్ బహిరంగసభ

**★ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్‌నాయక్**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11): కడ్తాల్ మండలం ఉమ్మడి మైసిగండి పరిధిలోని వివిధ గ్రామపంచాయతీలలో గురువారం లంబాడహక్కుల పోరాటసమితి నూతన కమిటీల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ముఖ్య అతిధిగా హాజరై నూతన కార్యవర్గ ఎన్నికను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామ, మండల కమిటీల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల నియామకం త్వరలోనే పూర్తిచేసి 20వేల మంది బంజారాలతో తొందరలోనే నియోజకవర్గ భారీ బహిరంగ సభకు కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కడ్తాల్ మండలం ఉమ్మడి మైసిగండి పరిధిలోని నాలుగు గ్రామపంచాయతీలలో ఎల్ హెచ్ పిఎస్ గ్రామ కమిటీ నియామక ప్రక్రియను నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మైసిగండి గ్రామపంచాయతీ నుండి ఎల్ హెచ్ పిఎస్ గ్రామ అధ్యక్షుడిగా రామావత్ ప్రవీణ్ కుమార్ నాయక్, గానుమర్ల తండా గ్రామపంచాయతీ నుండి జర్పుల కిషన్ నాయక్, పెద్దవేములోని బాయి తండా నుండి కొర్ర శ్రీను నాయక్, గడ్డమీది తండా నుండి సభావట్ శ్రీను నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా వీరితో పాటు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ త్వరలోనే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎల్ హెచ్ పి ఎస్ గ్రామ కమిటీల ఎన్నికల తర్వాత మండల స్థాయి కమిటీలు ఎన్నిక చేసుకొని తర్వాత తాలూకా స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకొని తాలూకా స్థాయిలో 20వేల మంది బంజారాలతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సభకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు రానున్నారని ఆయన తెలిపారు. బంజారా బిడ్డలు ఎవరికంటే తక్కువ కాదని బంజారాలను చిన్నచూపు చూస్తున్న కొంతమందికి రాబోయే స్థానిక ఎన్నికల్లో బంజారాల సత్తా చూపిస్తామని




దశరథ్‌నాయక్ ఉద్ఘాటించారు. అదేవిధంగా అంచలంచలుగా ఎదుగుతున్న నన్ను కొంతమంది కంకణం కట్టుకొని దుష్ప్రచారం చేస్తూ అనగదొక్కాలని చూస్తున్నా వ్యక్తికి ఏ పార్టీ వారైనా సరే ఓడ గొట్టి తీరుతామని హెచ్చరించారు రాబోవు కాలంలో భవిష్యత్తు తరాలు బహుజన వాదానిదేనని తెలిపారు రాబోవు కాలంలో బంజారా సోదరులు ఏక తాటిపై వచ్చి బంజారాల కోసం పార్టీలకు అతీతంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు తాలుకలో 35% బంజారా బిడ్డల ఓట్లు ఉన్నాయని బంజారా బిడ్డలు ఎవరికి అనుకుంటే వాళ్లే ఎమ్మెల్యేలు అవుతారని సూచించారు. లంబాడీలంతా కలిసికట్టుగా పని చేయాలని బంజారా సోదరులకు దశరథ్‌నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్, శ్వేతా భూనాథ్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ ఉప సర్పంచ్ శారద పాండు, రమణ నాయక్, నాయకులు శ్రీను, లక్ష్మణ్ నాయక్, సోమ్లా నాయక్, భీమ నాయక్, మోతిలాల్, రాజు, రాజశేఖర్, జగన్, తేజు, హరి, నాగేష్ బన్సీలాల్, రమేష్ , గణేష్ , సరియా, రవి, దత్తు , మల్లేష్ , శ్రీకాంత్, రాజేష్ ,నరేష్, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం అనుమానంతో ...భార్యను చంపిన భర్త



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 11): వివాహేతర సంబంధం అనుమానంతో భార్యను భర్త చంపిన సంఘటన మండల పరిధిలోని రేగడి చిల్కమర్రిలో గురువారం జరిగింది. స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ కథనం మేరకు... రేగడి చిల్కమర్రి గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి, జయమ్మ భార్య భర్తలు. తన భార్య జయమ్మ వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో వెంకట్‌రెడ్డి తరుచుగా భార్యతో గొడవ పడేవాడని, ఈ నేపథ్యంలో గురువారం రాత్రి సుమారు 1.30 సమయంలో భార్య భర్తల మధ్య మరోసారి గొడవ జరిగిందని, వెంకట్‌రెడ్డి జయమ్మను కొట్టగా, జయమ్మ తల గోడకు తగిలి, అక్కడికక్కడే మృతి చెందిందని ఎస్సై తెలిపారు. మృతురాలి కొడుకు విష్ణువర్ధన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# గొర్రెలు, మేకల దొంగతనం

కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 11): మండల పరిధిలోని వెంకిర్యాల, తంగళ్లపల్లి గ్రామాల్లో గొర్రెలు, మేకలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిచ్చినట్లు స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ గురువారం తెలిపారు. ఎస్సై కథనం మేరకు... మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన కొలుములు యాదయ్య గత నెల 29వ తేదీన తన చేను దగ్గర ఉన్న కొట్టంలో 80 గొర్రెలను, మూడు మేకలను కట్టెసి వెళ్లాడు. మరుసటి రోజు తెల్లవారు జామున 3 గంటల సమయంలో కొట్టం వద్దకు వచ్చి చూడగా, 8 గొర్రెలను, ఒక మేకను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని ఎస్సై వివరించారు. అలాగే మండల పరిధిలోని తంగళ్లపల్లి గ్రామానికి చెందిన దివిటి చంద్రయ్య గత నెల 5వ తేదీన తన చేను దగ్గర ఉన్న కొట్టంలో 8 మేకలను కట్టెసి ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు ఉదయం 6 గంటలకు వచ్చి చూడగా 8 మేకలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని ఎస్సై వివరించారు. బాధితులు ఇద్దరి ఫిర్యాదు మేరకు గురువారం కేసులు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఎట్టకేలకు షాద్ నగర్ నుండి పరిగి బిటీ రోడ్డుకు ప్యాచ్ వర్క్ లు ప్రారంభం

**- వాహనదారుల ఇక్కట్లు తొలిగినందుకు వాహనదారుల హర్షం**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు: 11): మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న కు జిల్లేడు– చౌదరి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివెంద్రం పల్లి రాజు పరిగి బి టీ రోడ్డు పూర్తిగా గత రెండు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నా దని ఎమ్మెల్యే శంకర్ దృష్టికి తీసు కెళ్లరు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు అని పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు. షాద్ నగర్ నుండి పరిగి బి టీ రోడ్డు మరమ్మతు పనులు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు. పరిగి బి టీ రోడ్డు అక్కడ అక్కడ పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయని ఆయన అన్నారు. లాల్ పహాడ్ నుండి చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని బి టీ రోడ్డు ల కు కూడా ప్యాచ్ వర్క్ లు వేస్తారని రాజు తెలిపారు. ఈ రెండు మూడు నెలల పాటు భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నా దని అందుకు ఎమ్మెల్యే శంకర్ స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన తరువాత అధికారులు వెంటనే పనులు చేస్తూ న్నారని, ఏదిఏమైనా ద్విచక్ర వాహన చోదకులు రోడ్డు పనులు ప్రారంబించి నందుకు ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.